ఘనంగా వివేకానంద జయంతి



స్వచ్ఛంద సేవకురాలికి పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లు

కార్పొరేషన్/కలెక్టరేట్/కరీంనగర్‌రూరల్/మానకొండూర్/ విద్యానగర్/కోర్టుచౌరస్తా/హుజూరాబాద్‌టౌన్/ వీణవంక/ సైదాపూర్/గన్నేరువరం/ తిమ్మాపూర్ రూరల్/ గంగాధర, జనవరి 12: జిల్లా వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను శుక్రవారం పలు సంఘాలు, యువజన సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జ్యోతి నగర్‌లోని వివేకానంద చౌరస్తాలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మేయర్ యాదగిరి సునీల్‌రావు, మున్సిపల్ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ హాజరయ్యారు. వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వచ్ఛందంగా సేవలందించిన పలువురికి తెలంగాణ యువజన సమితి ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ, యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి-హరిశంకర్, కార్పొరేటర్లు రాపర్తి విజయ, గందె మాధవి, గంట కళ్యాణి, కంసాల శ్రీనివాస్, ఆయా సంఘాల నాయకులు రాజు, సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రేకుర్తిలో కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. యూత్ ప్రతినిధులు బండారి చంద్రయ్య, దుర్గం లింగమూర్తి, శ్రీనివాస్, బోర్లకుంట రేవంత్, బాలకృష్ణ, జాడి అనిల్, కిరణ్ పాల్గొన్నారు. మీ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధీ రోడ్డులోని వృద్ధుల హాస్టల్‌లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బెజుగం మధు, చిందం వెంకటేశ్, రంగ సంతోష్, శీలం నవీన్, దైద తిరుపతి, కూర సతీశ్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో వివేకానంద చిత్రపటానికి కలెక్టరేట్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి రవికుమార్, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు కొండయ్య, రాజ్‌మహ్మద్, అంకయ్య, విశ్వేశ్వరరావు, యాకూబ్ అలీ, రవీందర్, వెంకటేశ్‌నాయక్ పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వివేకానంద చిత్రపటానికి ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, సూపరింటెండెంట్ సంపత్, ఏఈ వెంకటరమణరెడ్డి, రుద్ర రాములు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మానకొండూర్‌లో వివేకానంద చిత్రపటం వద్ద బీజేపీ మండలాధ్యక్షుడు రాపాక ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్‌రెడ్డి, రంగు భాస్కరాచారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు అంబటి తిరుపతిరాజు, సొన్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్‌గౌడ్, కంది రాజిరెడ్డి, అశోక్, రమేశ్‌పటేల్, రమణయ్య, కోటేశ్వర్, శ్రీనివాస్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్‌లోని వివేకానందుడి విగ్రహానికి ఎంపీ బండి సంజయ్, బీజేపీ సీనియర్ నాయకుడు పోల్సాని సుగుణాకర్ రావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ బండి సంజయ్ చేతుల మీదుగా పలువురు యువతీ యువకులకు యువసేవ పురస్కారాలు అందజేశారు. కార్పొరేటర్ రాపర్తి విజయ, నాయకులు దుర్గం మారుతి, ఆనంద్, దేవేందర్ రావు, తాడూరి బ్రహ్మం, శ్రీనివాస్ గౌడ్, గుడిపాటి జితేందర్ రెడ్డి, బాసం కుమార్, సుమన్, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక మార్కెట్ కాంప్లెక్స్‌లో అఖిల భారతీయ గ్రాహక్ పంచాయత్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. సంఘం బాధ్యులు భగవాన్ రెడ్డి, నాగమల్ల సురేశ్, శ్రీనివాస్, శ్రీధర్, సురేశ్, శ్రావణ్, బన్ని, అన్వేష్ రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు. జిల్లా కోర్టులో వివేకానంద చిత్రపటానికి కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వాల మహేందర్, సభ్యులు సిరికొండ శ్రీధర్‌రావు, బెజ్జంకి శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, రఘువీర్, కృష్ణార్జునాచారి, గుడిపాటి సత్యం రెడ్డి, బండ శివకుమార్, కటకం శ్రావణ్ పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. వీణవంక మండలం బేతిగల్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల రవీందర్‌రావు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, స్వీట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ మోరె సారయ్య, ఎంపీటీసీ మోరె స్వామి, ఉపసర్పంచ్ చొప్పరి తిరుపతి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలం లస్మన్నపల్లిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఎస్ఐ ఆరోగ్యం, సర్పంచ్ కాయిత రాములు, పాలకవర్గ సభ్యులు, పాల్గొని నివాళులర్పించారు. గన్నేరువరం మండల కేంద్రంలో వివేకానంద చిత్రపటానికి తహసీల్దార్ భిక్షపతి, ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు న్యాత సుధాకర్, పుల్లెల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో వివేకానంద విగ్రహానికి సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, రావుల శ్రీనివాస్ గౌడ్, కొయ్యెడ శ్రీనివాస్ గౌడ్, రావుల శంకర్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలో నాయకుడు జంగిలి మహేందర్, నగరంలోని సరస్వతీనగర్‌లోని కపిల్ బాలకుటీర్‌లో హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు సాగర్ వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్, బాలకుటీర్ ఇన్‌చార్జి వకులా దేవి పాల్గొన్నారు.

విజేతకు బహుమతి అందజేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

మహనీయుడు స్వామి వివేకానంద

- కలెక్టర్ పమేలా సత్పతి

కొత్తపల్లి, జనవరి 12: భారతదేశ ఔన్నత్యాన్ని దశ, దిశలా చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నగరంలోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వివేకానంద జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విజేతలకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు, మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం కో-ఆర్డినేటర్ వెంకట్‌రాంబాబు, డీవైఎస్‌వో రాజవీరు, డీఆర్డీవో శ్రీలత, జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాశ్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నతానియేల్, డీటీడబ్ల్యూవో జనార్దన్, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అధికారి రవీందర్ పాల్గొన్నారు.

పిల్లలను బడికి పంపించాలి

కార్పొరేషన్, జనవరి 12: బడీడు పిల్లలను పాఠశాలకు పంపించాలని 3వ డివిజన్ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ తల్లిదండ్రులకు సూచించారు. స్థానిక కిసాన్‌నగర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించగా, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

విశిష్ట సేవా పురస్కారం

విద్యానగర్, జనవరి 12: మేము సైతం యువసేన ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్నకు శుక్రవారం వివేకానంద జయంతి సందర్భంగా విశిష్ట సేవా పురస్కారాన్ని మేయర్ సునీల్ రావు అందజేశారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ, పురస్కారంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు.

ఆర్టీసీ డీఎంకు పురస్కార ప్రదానం

హుజూరాబాద్‌టౌన్, జనవరి 12: ఆర్టీసీ హుజూరాబాద్ డీఎం శ్రీకాంత్ మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ నుంచి జాతీయస్థాయి సంక్రాంతి పురస్కారాన్ని అందుకున్నారు. శుక్రవారం సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నాగుల సత్యం గౌడ్ స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో డీఎంకు పురస్కారాన్ని ప్రదానం చేసి సన్మానించారు.

కొత్తకొండ జాతరకు ప్రత్యేక బస్సులు

హుజూరాబాద్‌టౌన్, జనవరి 12: కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు ఈ నెల 13నుంచి హుజూరాబాద్ డిపో నుంచి 20 ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు డిపో మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT HUZURABAD
I.A.NO. 15 OF 2023
IN
A.S.NO. 28 OF 2018

Between:
Abbidi Veera Raghava Reddy
...Petitioner/Appellant
AND
Mididoddi Rajaiah and others
...respondent/defendant

To,
Mididoddi Prameela w/o Late Venkataiah age 60 yrs r/o Vennampally v/o Saidapoor mandal of Karimnagar dist.

Whereas above named Petitioner/Appellent filed a Appeal suit against the orders and Decree passed in OS.No. 166 of 2010 in favour of the respondents by challenging the above order and decree of the suit schedule property and you are hereby required to appear in this court on dated 02-02- 2024 at 10:30 AM either in person or by pleader duly instructed and able to answers all the material allegation relating to above proceeding also taken once that in default of your appearance on the above said date the issues will be settled and the Appeal suit heard and determined in your absence you shall also bring with you or send by your pleader any documents which the Appellent/ plaintiff desires to inspect and documents on which you intend to delay in support of your defence and to required to file your counter and written statement.

BY THE ORDER OF THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT IN I.A NO. 15 OF 2023 IN AS NO. 28/2018 DATED 15/19/2023, GIVEN THIS PUBLIC NOTICE TO COMPLED WITH COURT ORDER

Sd/- **Nalla Bhoomi Reddy,** Advocate
Huzurabad. Cell: 9948551706

PLOT FOR SALE

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-319319

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

శ్రీ చైతన్యలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్

తిమ్మాపూర్, జనవరి 12: ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన నలుగురు ఎంబీఏ విద్యార్థులు హైదరాబాద్‌కు చెందిన హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్ ట్రైనింగ్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సీడీసీ ఇన్‌చార్జి వినయ్, హెచ్‌వోడీ అభినందించారు.

విద్యార్థులకు అల్పాహారం అందజేత

గంగాధర, జనవరి 12: గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కరీంనగర్ ఏఆర్ అకాడమీ చైర్మన్ లక్ష్మణ్ శుక్రవారం అల్పాహారం అందజేశారు. అనంతరం వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ప్రమీల, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, జనవరి 12: నగరంలోని 33/11కేవీ అంబేద్కర్ నగర్, వావిలాల పల్లె, బ్యాంక్ కాలనీ, టవర్ సర్కిల్, వాటర్ వర్క్స్(హౌసింగ్ బోర్డుకాలనీ) సబ్ స్టేషన్ల పరిధిలోని 11కేవీ ఫీడర్లకు శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-1 ఏడీఈ ఎస్ నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే, భగత్ నగర్, ముకరంపుర, విఘ్నేశ్వర కాలనీ, వెంకటేశ్వర కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, ఎర్రగుట్టపల్లి, కట్టరాంపూర్ ఏరియా, అంబేద్కర్ స్టేడియం, కలెక్టరేట్ కాంప్లెక్స్, బస్టాండ్ ఏరియా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, ఎల్ఐసీ ఆఫీస్, తిరుమల్‌నగర్, గణేశ్‌నగర్, హనుమాన్ నగర్, ధోబీవాడ, కమాన్ ఏరియాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-2 ఏడీఈ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మానకొండూర్, జనవరి 12: మానకొండూర్ సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్లలో మరమ్మతులు చేపడుతున్నందున మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఫసీఅహ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

గంగాధర, జనవరి 12: చిన్నాచంపల్లిలో శుక్రవారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. సర్పంచ్ దోర్నాల హన్మంతరెడ్డి, ఎంపీటీసీ కోలపురం లక్ష్మణ్, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

యువత వ్యవసాయం దిశగా సాగాలి

- రిటైర్డ్ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ చేరాలు

జమ్మికుంట, జనవరి12: దేశ భవిష్యత్ అంతా యువత చేతిలో ఉందని, యువత వ్యవసాయం దిశగా సాగాలని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం రిటైర్డ్ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ చేరాలు పిలుపునిచ్చారు. సాగులో సాంకేతిక నైపుణ్యంతో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని, వ్యవసాయ విద్య అభ్యసించే విద్యార్థులు రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. శుక్రవారం పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్‌కు చెందిన మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ, కేవీకే ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే, విద్యార్థులకు వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ చేరాలు మాట్లాడుతూ, వ్యవసాయ విద్యార్థులు శాస్త్రీయ పద్ధతులను నమూనాలుగా తయారు చేసి వాటి గురించి రైతులకు తెలియజేయాలన్నారు. దీంతో రైతులు శాస్త్రీయ పద్ధతులను త్వరగా అర్థం చేసుకుని సాగులో ముందుకు సాగుతారని తెలిపారు. నేటి యువత సాంకేతికంగా ఉత్సాహంగా ఉన్నారని, వారి నైపుణ్యం రైతుల అభివృద్ధికి దోహదపడాలని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ వెంకటేశ్వర్‌రావు, మల్లారెడ్డి వ్యవసాయ యూనివర్సిటీ ఆచార్యుడు డాక్టర్ శివశంకర్ సూచించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అగ్రి విద్యార్థులు వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇక్కడ కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ మహేశ్, శ్రీనివాస్, విజయ్, అగ్రి విద్యార్థులు, రైతులు, తదితరులున్నారు.

డీసెట్ వెబ్ ఆప్షన్లకు అవకాశం

తిమ్మాపూర్, జనవరి 12: డీసెట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు మరోసారి వెబ్ ఆప్షన్స్ పెట్టుకునే సౌకర్యం కల్పించినట్లు డైట్ ప్రిన్సిపాల్ శ్రీరాం మొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు గైర్హాజరైన అభ్యర్థులు ఈనెల 17న ఎల్ఎండీ కాలనీలోని డైట్‌లో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని పేర్కొన్నారు.

ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు

రాంనగర్, జనవరి 12: కొత్తపల్లి, రేకుర్తి ప్రాంతాల్లో జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. రంగు వినయ్, యాదగిరి, ఉపేందర్‌ను అదుపులోకి తీసుకొని, వారి నుంచి 1726 గ్రాముల రెండు గంజాయి పొట్లాలు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రూరల్ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయికి అలవాటు పడిన మరో ఆరుగురిని ఎక్సైజ్ అర్బన్ స్టేషన్‌లో బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు.

'కాంగ్రెస్ రామమందిర నిర్మాణానికి వ్యతిరేకమా.. అనుకూలమా..?'

విద్యానగర్, జనవరి 12: కాంగ్రెస్ పార్టీ రామమందిర నిర్మాణానికి వ్యతిరేకమా..? అనుకూలమా..? కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. నగరంలోని ఉజ్వల పార్కు సమీపంలో గల సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ) విస్తరణ కేంద్రాన్ని సందర్శించారు. నూతన భవన నిర్మాణం తరగతి గదులు వర్క్ షాప్‌ను పరిశీలించారు. అధికారులతో భేటీ అయ్యారు. అనంతరం కాంగ్రెస్ తీరుపై విమర్శలు చేశారు.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎంపీ

చిగురుమామిడి, జనవరి 12: మండలంలో ఇందుర్తి-సుందరగిరి, ఇందుర్తి-హుస్నాబాద్ పరిధిలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ పరిశీలించారు. రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టిన ఇందుర్తి-సుందరగిరి రోడ్డు పనుల్లో జరుగుతున్న జాప్యంపై ఆరా తీశారు. పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నదని స్థానికులు ఆరోపించడంతో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను పిలిచి ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రకు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చివరి ఆయకట్టుకు సాగు నీరందించాలి

వీణవంక, జనవరి 12: రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాలని వీణవంక సర్పంచ్ నీల కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీణవంక రైతులతో కలిసి శుక్రవారం శంకరపట్నం మండలంలోని కల్వల చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా రైతులను సీఎం కేసీఆర్ కాపాడుకున్నారని గుర్తుచేశారు. మండలంలోని 15 గ్రామాల్లో వేల ఎకరాలకు సాగు నీరందించే కల్వల ప్రాజెక్ట్ (చెరువు) గండ్లుపడి పూర్తిగా దెబ్బతిన్నదని, సాగు సమయానికి నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని పేర్కొన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కల్వల ప్రాజెక్ట్ పునరుద్ధరణకు రూ.70 కోట్లు మంజూరు చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే అధికారులు స్పందించి రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, లేని యెడల ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

సీపీఎస్ రద్దు కోసం జాతీయ సమ్మె

కలెక్టరేట్, జనవరి 12: సీపీఎస్ రద్దు కోసం ఫిబ్రవరి 16న జాతీయ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు. నగరంలోని సంఘం జిల్లా కార్యాలయంలో శుక్రవారం సమ్మె సన్నాహక సమావేశం నిర్వహించారు. సంఘం ప్రతినిధులు ఎం రాజమౌళి, తంగెళ్ల రాజ్‌కుమార్, షర్ఫొద్దీన్, వెంగళ్‌దాస్ హరికుమార్, గాజుల మల్లేశం, చీకట్ల రాజేశం, తొగరి వెంకటేశ్వర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

అన్నదానం చేస్తున్న సంస్థ ప్రతినిధులు

కమాన్‌చౌరస్తా, జనవరి 12: కేశోరామ్ ఇండస్ట్రీస్, బిర్లా శక్తి సిమెంట్ ఫౌండర్ బసంత్ కుమార్ బిర్లా జయంతిని పురస్కరించుకొని నగరంలోని అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెటింగ్ మేనేజర్ అనిల్ కుమార్ వర్మ, అసిస్టెంట్ మేనేజర్ సునీల్ కుమార్, టెక్నికల్ ఇన్‌చార్జి సురేశ్ పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే విద్యుత్ ప్రమాదాల నివారణ

ముకరంపుర, జనవరి 12: అప్రమత్తతతోనే విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పతంగులను విద్యుత్ తీగలు, సెల్ టవర్లు, ఇంటి డాబాలపై విద్యుత్ లైన్లు ఉన్న చోట ఎగురవేయవద్దని సూచించారు. విద్యుత్ తీగలు, స్తంభాలు, చెట్లపై పడితే తీసే ప్రయత్నం చేయవద్దన్నారు.

మ్యూజియం సందర్శించిన కలెక్టర్

కలెక్టరేట్/కమాన్‌చౌరస్తా, జనవరి 12: జిల్లా కేంద్రంలోని పురావస్తు శాఖ మ్యూజియంను శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మ్యూజియంలో భద్రపరిచిన కాకతీయుల కాలం నాటి శిల్పాలు, రాతి పనిముట్లు, కళాఖండాలను పరిశీలించారు. భద్రపరిచిన వాటి వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట డీఆర్డీవో శ్రీలత, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాశ్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నతానియేల్, డీటీడబ్ల్యూవో జనార్దన్, డీఎస్‌డీవో రాజవీరు తదితరులున్నారు.

వీసీ ఏర్పాట్లు పరిశీలించిన డీపీవో

తిమ్మాపూర్, జనవరి12: మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించనున్న వీడియో కాన్ఫరెన్స్‌కు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ పరిశీలించారు. రైతులతో మంత్రులు, శాస్త్రవేత్తలు నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 15న సంక్రాంతి పండుగ రోజున వీసీ నిర్వహించే అవకాశం ఉండగా, ఇందుకోసం తెర ఏర్పాటు, నెట్‌వర్క్, ఇతర పనులను ఏడీఏ శ్రీనివాస్, ఏవో సురేందర్‌తో కలిసి పరిశీలించారు. జిల్లాలో తిమ్మాపూర్ రైతు వేదికను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవో, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో ముగ్గురికి కరోనా పాజిటివ్

విద్యానగర్, జనవరి 12: జిల్లాలో శుక్రవారం ముగ్గురికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని సూచించారు.

హిట్ అండ్ రన్ యాక్ట్‌కు వ్యతిరేకంగా ధర్నా

తెలంగాణచౌక్, జనవరి 12: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ యాక్ట్‌కు వ్యతిరేకంగా లారీ, టిప్పర్ డ్రైవర్లు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ముకుందరెడ్డి, పున్నం రవి, శివ, రామచంద్రన్, పవన్, మహేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బస్టాండ్‌లో పండుగ సందడి

బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

సంక్రాంతి నేపథ్యంలో కరీంనగర్ బస్టాండ్ శుక్రవారం ప్రయాణికులతో కిటకిటలాడింది. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులతో పాటు పట్టణాల నుంచి స్వగ్రామాలకు వెళ్లే వారితో బస్టాండ